16. జెల్లీఫిష్ ఏమిటి మంచి చేస్తుంది ?

సముద్రపు ఆరోగ్యానికి జెల్లీ ఫిష్ కీలకమైనవి. హానికరమైన జూప్లాంక్టన్ మరియు చిన్న చేపల జనాభా వంటి ఆహారాన్ని వాటి స్పర్శాంకురాలతో నాశనము చేయును . జెల్లీ ఫిష్ ఎక్కువ కార్బన్‌ను సముద్ర లోతుల్లోకి రవాణా చేస్తుంది, జీవవైవిధ్యాన్ని పెంచుతుంది. ట్రిగ్గర్ ఫిష్, సన్ ఫిష్ మరియు సముద్ర తాబేలు సహా అనేక సముద్ర జీవులు జెల్లీ ఫిష్ తినడానికి ఇష్టపడతాయి.

17. జెల్లీ ఫిష్ నొప్పిని అనుభవించగలదా?

జెల్లీ ఫిష్ మానవుల వలే నొప్పిని అనుభవించదు. వీటికి మానవుల వలే మెదడు, గుండె, ఎముకలు లేదా శ్వాసకోశ వ్యవస్థ లు ఉండవు. అవి 95% నీరు మరియు వాటి వాతావరణాన్ని గ్రహించటానికి అనుమతించే న్యూరాన్ల యొక్క ప్రాథమిక నెట్‌వర్క్ మాత్రమే కలిగి ఉంటాయి.

18. జెల్లీ ఫిష్ చీకటిలో మెరుస్తుందా?

అవును అవి మెరవగలవు. కొన్ని జెల్లీఫిష్లలో కాంతి ప్రసరింపజేయటానికి వీలు కలిగించే జీవకాంతి అవయవాలను కలిగి ఉంటాయి. ఇది ప్రధానంగా పరభక్షకాల నుండి రక్షించుకొనుటకు రక్షణ యంత్రాంగంగా ఉపయోగించబడుతుందని నమ్ముతారు, అయితే ఆహారాన్ని ఆకర్షించడానికి లేదా అంతర్గత సమాచారం కోసం కూడా దీనిని ఉపయోగించవచ్చు.

19. జెల్లీ ఫిష్ ప్లాంక్టన్ ఆ?

జెల్లీ ఫిష్ ఒక జూ ప్లాంక్టన్ (గ్రీకు పదం ప్లంక్టన్ నుండి, సంచారం లేదా ప్రవాహం అని అర్థం) అవి బలమైన ఈతగాళ్ళు కాదు, కాబట్టి అవి సముద్ర ప్రవాహాల దయతో ఉంటాయి.

20. జెల్లీ ఫిష్ ఎలా పునరుత్పత్తి చేస్తుంది ?

జెల్లీ ఫిష్‌లు లైంగిక మరియు అలైంగిక రీతిలో పునరుత్పత్తి చెందుతాయి

21. భారత తీర ప్రాంతంలో ఎన్ని జాతుల జెల్లీ ఫిష్‌లు దొరుకుతాయి ?

భారతదేశంలో 212 జాతుల హైడ్రోజోవా, 37 జాతుల సైఫోజోవాన్, 5 జాతుల క్యూబోజోవా నివేదించబడ్డాయి. తమిళనాడు తీరం వెంబడి, 14 సైఫోజోవాన్ మరియు 2 క్యూబోజోవాన్ జాతులు నివేదించబడ్డాయి.

22. జెల్లీ ఫిష్‌లు తినదగినవా?


అవును. ప్రపంచవ్యాప్తంగా 38 జాతుల జెల్లీ ఫిష్‌లు మానవులు ఆహార నిమిత్తం వినియోగిస్తున్నట్లు సమాచారం. మానవ వినియోగం కోసం జెల్లీ ఫిష్‌ను ప్రాసెస్ చేసిన మొదటి దేశం చైనా. భారతదేశంలో నాలుగు జాతులు ప్రాసెస్ చేయబడి ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయి.


*Prepared by:*

Pralaya Ranjan Behera , Shubhadeep Ghosh,
Rajesh Kumar Pradhan, Raju Saravanan,
M. Satish Kumar, V. Venkateswarlu
Vishakhapatnam Regional Centre of ICAR-CMFRI, Vishakhapatnam, A.P. - 530003



Prepared under Project: MBD/JLY/32
CMFRI Pamphlet No.89/2020

# Jelly facts

# జెల్లీ ఫిష్ యొక్క వాస్తవాలు


**ICAR– Central Marine Fisheries Research Institute**
**Visakhapatnam Regional Center , Andhra Pradesh-530003**

కేంద్ర సముద్ర మత్స్య పరిశోధనా సంస్థ ,
విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం,
ఆంధ్రప్రదేశ్- 530003.

www.cmfri.org.in

1. ప్రపంచ జెల్లీ ఫిష్ డే ఎప్పుడు జరుపుకుంటారు ?

ప్రతి సంవత్సరం నవంబర్ 3 న ప్రపంచ జెల్లీ ఫిష్ డే గా జరుపుకుంటారు .

2. జెల్లీ ఫిష్ చేపలా ?

కాదు!జెల్లీ ఫిష్ నిజానికి చేప కాదు; ఇవి చేపలగా పరిగణించలేవు ఎందుకంటే అవి పైలంసినిడరియన్లలో అకశేరుకాలు (వెన్నుపూస లెని జంతువులు).

3. ఎంతకాలంగా జెల్లీ ఫిష్ భూమిపై జీవిస్తున్నది?

జెల్లీ ఫిష్ మనకు మరియు డైనోసార్లకు ముందు కూడా చాలా కాలం పాటు ఉనికిలో ఉన్నాయి. అవి షుమారు 650 మిలియన్ సంవత్సరాల నుండి సముద్రాలలో ఉన్నాయి.

4. జెల్లీఫిష్లు ఎక్కడ కనిపిస్తాయి ?

సముద్ర మరియు మంచినీటిలో జెల్లెఫిష్లు కనుగొన్నారు , ఏది ఏమయినప్పటికీ మంచి నీటి జెల్లీఫిష్లు చాలా చిన్నవి మరియు ప్రమాదకరమైనవిగా పరిగణించబడవు.

5. జెల్లీఫిష్ అనేది దేనితో తయారు చేయబడినది ?

జెల్లీఫిష్ అనేది సుమారు 90% కి పైగా నీరు కలిగివుండును.

6. జెల్లీ ఫిష్ కు మెదడుఉందా ?

జెల్లీఫిష్ల కు హృదయాలులేవు ,రక్తం,ఎముకలు లేదా మెదళ్ళుఉండవు, బదులుగా నరాల వలలు కలిగిఉంటాయి. ఇది పర్యావరణంలోని మార్పులను మరియు జంతువుల ప్రతిస్పందనలను సమన్వయంచేస్తుంది.

7. జెల్లీఫిష్లు కు కన్నుఉందా ? అవి నీటి అడుగున చుడగలవా ?

బాక్స్ జెల్లీఫిష్లుకు వాస్తవానికి 24 కళ్ళుకలిగిఉంటాయి, ఇవి తమ మార్గంలో లభించేవస్తువులను గుర్తించగలవు.

8. జెల్లీఫిష్లు ఏమి తిన్నను ?

జెల్లీఫిష్లు ఇవి చిన్నగా, తేలియాడుతున్న సముద్రపు జంతువులను, మరియు ఉప్పు నీళ్ల చిన్నగడ్డలను ఉండే ప్లాంక్టన్ వంటి అనేకరకాల జంతువులను తింటాయి. పెద్దజెల్లీలు చేపలగుడ్లు లేదా సముద్ర నత్తలు మరియు పీతలు తింటాయి. పెద్దవైన జెల్లీఫిష్లు చిన్న చేపలను తింటూ, స్వజాతి భక్షణ చూపుతాయి.

9. జెల్లీ ఫిష్సమూహాన్ని ఎలా పిలుస్తారు ?

ఒక జెల్లీఫిష్ సమూహాన్ని బ్లూం, స్వార్మ్ లేదా స్మాక్ అని పిలుస్తారు .

10. ఎంతకాలం జెల్లీ ఫిష్ నివసించవచ్చు?

జెల్లీ ఫిష్ జాతులలో చాలా వరకు 1-2 సంవత్సరాల వరకు జీవించవచ్చు మరియు కొన్ని 20 సంవత్సరాల వరకు జీవించి ఉండవచ్చని తెలుస్తుంది.

11. మానవులకు జెల్లీ ఫిష్ విషపూరితమా ?

అన్ని జెల్లీ ఫిష్ లు "స్టింగ్స్" వివిధ స్థాయిలలో విషాన్ని ఉత్పత్తి చేస్తాయి. "సుమారు 2% జెల్లీఫిష్ విషపదార్థాలు మానవులకు తీవ్ర హానికరమైనవి.

12. చనిపోయిన జెల్లీ ఫిష్ (sting) కుట్టగలవా ?

ఒక జెల్లీ ఫిష్ ఇది చనిపోయినప్పటికీ మరియు ఒడ్డున చేరినదైనా స్టింగ్ చేయగలదు. టెంటకిల్స్ లో కనిపించే (nematocyst) సిస్టులు దాన్నితాకితే విషం వదులుతుంది. ఉత్త చేతితో ఏ జెల్లీ ఫిష్ లను తాకవద్దు.

13. ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకమైన జెల్లీ ఫిష్ ఏమిటి ?

ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకమైన జెల్లీ ఫిష్ లలో ఒకటిబాక్స్ జెల్లీ ఫిష్ (చిరోన్క్స్ ఫ్లెకెరి *Chironex fleckeri*). అవి ప్రధానంగా ఉత్తర ఆస్ట్రేలియా తీరం మరియు ఇండో-పసిఫిక్ లో *లభించును.* బాక్స్ జెల్లె ఫిష్ లో 23 కళ్ళు మరియు 15 టెంటకిల్స్(tentacles) ను కలిగి మూడు మీటర్లు (10 అడుగులు) పొడవున ఉంటాయి.

14. జెల్లీ ఫిష్ స్టింగ్ కు ప్రథమ చికిత్స ఎలా ?

జెల్లీ ఫిష్ కుట్టడం చాలా వరకు ప్రాణాంతకమైనది కాదు. జెల్లీ ఫిష్ కుట్టిన ప్రాంతంలో వినెగార్ ని ఉపయోగించటం ద్వారా నొప్పి తగ్గించేలా ద్రోహదం చేయును. మంచినీరు పోయకూడదు లేదా ప్రభావిత ప్రాంతంపై రుద్దకోడదు. బాక్స్ జెల్లీ ఫిష్ల స్టింగ్(కుట్టుట) చేసినప్పుడు వైద్యము అవసరము.

15. అన్ని జెల్లీ ఫిష్ లు అమరత్వం గలవా?

జెల్లీ ఫిష్ యొక్క జీవిత కాలం వాటి యొక్క జాతుల మధ్య మారుతూ ఉంటుంది. కొన్ని జెల్లీఫిష్లు కొన్నిరోజులు మాత్రమే నివసిస్తాయి, మరి కొన్ని సంవత్సరం వరకు జీవిస్తాయి. టర్రిటోప్సిస్ డోహ్రిని అనే రకము జెల్లీ చేపలు'అమృతప్రాయము(మృత్యువు లేనివి)' అని పిలవబడతాయి. ఈ జెల్లీ ఫిష్ పాతది, అనారోగ్యము బారిన పడినపుడు లేదా ఆపదను ఎదుర్కున్నప్పుడు, దాని మనుగడ విధానము అనేది తనకు తానే ఒక యువ (చిన్న) రూపముగా అవ్వటానికి అనుమతిస్తుంది